గులాబీ జెండా ఎగురవేయడం తథ్యం

◆ ప్రచారంలో ఎంపీ నామా నాగేశ్వరరావు

చింతకాని, నవంబర్ 19 : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటర్లంతా కారు గుర్తుకు ఓటేయాలని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని, ఓటర్ల ఆశీర్వాదంతో మధిర గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం తథ్యమని ఎంపీ నామా నాగేశ్వరరా అన్నారు. నాగులవంచ గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేసిన ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమేనని, పోరాడి తెచ్చుకున్న ఆశల తెలంగాణలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో గడచిన తొమ్మిదేళ్లలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలను తలదన్నే విధంగా సంక్షేమం, అభివృద్ధి తెలంగాణలో జరిగిందని అన్నారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలో నంబర్ వన్ స్థానంలో దూసుకుపోవడమే కాక వినూత్నంగా వ్యవసాయానికి ప్రాధాన్యత నివ్వడంతో సబ్బండ వర్గాలు ఫుల్ జోష్‌తో ఉండడమే కాక పలు రైతు సంక్షేమ పథకాలతో సీఎం రైతు బాంధవుడయ్యాడని తెలిపారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై వేసి లింగాల కమల్‌రాజ్‌ను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతుబంధుకమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, బూత్‌కమిటీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

నా విజయం ప్రజావిజయం : లింగాల

ఎర్రుపాలెం, నవంబర్19: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భట్టివిక్రమార్కపై తన గెలుపు ప్రజల గెలుపు అని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. పెద్దగోపవరం, రేమిడిచర్ల, కొత్తపాలెం, రామాపురం, జమలాపురం, బంజర, కండ్రిక, వెంకటాపురం, నారాయణపురం, సత్యనారాయణపురం తదితర

నాగులవంచలో మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

గ్రామాల్లో ఆదివారం ఆయన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. భట్టివిక్రమార్క గెలుపు తన రాజకీయ లబ్ధి కోసమేనని, ప్రజలను పట్టించుకునే ఉద్దేశం ఆయనకు లేదని విమర్శించారు. మండల వ్యాప్తంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న ఆరు గ్యారెంటీలు వారంటీలు లేని పథకాలని విమర్శించారు. మీలో ఒకడిగా ఉన్న తనను కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. కమల్‌రాజు ప్రచారంలో టీడీపీ శ్రేణులు, వైఎస్ ఆర్ సీపీ శ్రేణులు జెండాలతో స్వాగతం పలికి స్వచ్ఛందంగా తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, రామకోటయ్య, మూల్పూరి స్వప్నశ్రీ

ఎర్రుపాలెం : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు

నివాసరావు, బాలరాఘవరెడ్డి, పురుషోత్తంరాజు, కొండేపాటి సాంబశివరావు, గోపాలరావు, మోహన్‌రావు, చిన్నబాబు, సింహాద్రి వెంకటేశ్వరరావు, భాస్కర్, సుధీర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు

తండ్రి గెలుపును కాంక్షిస్తూ తనయుడి ప్రచారం

కోమట్లగూడెంలో ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తున్న లింగాల అభ్యుదయ్

మ్యానిఫెస్టోలో అంశాలు వివరిస్తున్న అభ్యుదయ్

చింతకాని, నవంబర్ 19 : నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నిత్యం ప్రజల్లో ఉండే మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ కారు గుర్తుపై ఓట్లు వేయాలని లింగాల కమల్‌రాజు తనయుడు అభ్యుదయ్ ఆదివారం ఓటర్లను అభ్యర్థించారు. కోమట్లగూడెంతో పాటు పలు గ్రామాల్లో తండ్రి గెలుపు కోసం తనయుడు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో లోని ప్రతి అంశాలను ఇంటింటికీ వెళ్లి వృద్ధులను, దివ్యాంగులను పలకరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గడ్డం శ్రీనివాసరావు, తుడుం రాజేశ్, చాట్ల సురేశ్, చాట్ల భగవాన్, కొల్లి బాబు, వేముల నర్సయ్య, కోపూరి నవీన్, కాశంగి డేవీడ్, మర్రి ప్రకాశ్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 19 : మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ గెలుపు కోరకు ఆదివారం మండలంలో పలు గ్రామ శాఖల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సారి చింతకాని మండలం నుండి కారు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి లింగాల కమల్‌రాజ్‌కు గతం కంటే భారీ మెజార్టీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

కొదుమూరులో ఇంటింటి ప్రచారం

నరసింహపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు చింతకానిలో..

కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలి

సీఎం సభా స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావు

మధిర : సీఎం సభా స్థలాన్ని పరిశీలిస్తున్న కొండబాల కోటేశ్వరరావు, ఎర్రుపాలెం : మాట్లాడుతున్న లింగాల, కొండబాల

మధిర, నవంబర్19: మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపును కాంక్షిస్తూ ఈ నెల 21న నిర్వహించే సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ స్థలం వద్ద ఏర్పాట్లను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సభకు హాజరయ్యే కార్యకర్తలకు, నాయకులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈయన వెంట మొండితోక జయాకర్, రావూరి శ్రీనివాసరావు, కటారి రాఘవ, గద్దల నాని, మంకెన రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్19: ఈ నెల 21న మధిరలో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగసభకు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు స్వచ్ఛంధంగా పెద్ద ఎత్తున తరలిరావాలని మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. ఆదివారం జమలాపురంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే మండలంలోని చాలా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం పూర్తయిందని మిగిలిన గ్రామాలను కూడా సీఎం సభ అనంతరం పూర్తి చేయడం జరుగుతుందన్నారు.సమావేశంలో నాయకులు చావా రామకృష్ణ, గుర్రం రామారావు, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, మూల్పూరి శ్రీనివాసరావు, అంకసాల శ్రీనివాసరావు, పురుషోత్తంరాజు, కొండేపాటి సాంబశివరావు, బాలరాఘవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కిషోర్‌బాబు, లెనిన్, రాము, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య, పద్మశాలీలకు అండగా నిలుస్తా : లింగాల

లింగాల కమల్‌రాజును సన్మానిస్తున్న సంఘ నాయకులు

మధిర, నవంబర్19: ఆర్యవైశ్య, పద్మశాలీల సంఘాలకు అండగా నిలుస్తానని మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. మధిర ఆర్యవైశ్య, పద్మశాలీల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వనసమారాధనలో ఆయన మాట్లాడుతూ సంఘాలు ఐకమత్యంతో ఉన్నప్పుడే సంఘాల సమస్యల పరిష్కారానికి వీలు ఉంటుందన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయనను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కనుమూరి వెంకటేశ్వరరావు, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

గుండాల వంశి (ఫైల్)

ముదిగొండ నవంబర్ 19 : భార్య కాపురానికి రావట్లేదని మనస్థాపంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బాణాపురానికి చెందిన గుండాల వంశి (28) అనే యువకుడికి మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామానికి చెందిన ఓ యువతితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ఇరువురి మధ్య మనస్పర్థలు రాగా పలుమార్లు ఇరువైపుల పెద్దలు మాట్లాడి సర్దిచెప్పారు. కొద్ది నెలల క్రితం అతని భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదు. పలుమార్లు రమ్మని అడిగినా రాలేదు. ఇటీవల మరోసారి రమ్మని అడుగగా తాను రానని తేల్చి చెప్పడంతో మనస్థాపం చెందిన వంశీ శనివారం సాయంత్రం ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వంశీ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గజ్జెల నరేశ్ తెలిపారు.